# స్వరాజ్యం వచ్చింది

## — కోనేరు రాజబాబు

అది ఆగస్టు 15వ తేదీ -

దేశానికి 'స్వరాజ్యం' వచ్చిన రోజు. ఆబాల గోపాలం ఆనందపడే రోజు - గుర్తుంచుకునే రోజు —

ఈ దేశంలోనే పుట్టిన రామయ్యకది మరింతగా గుర్తుంచుకొనే రోజు - ఎందుకంటే తన భార్య 'సారాజ్యం' తన నుండి దూరంగా అందని తీరాలకు వెళ్ళిపోయిన రోజు—

ఎలా మరువగలడు మరి?

తాజ్ మహలంత కాకపోయినా ఆమె జ్ఞాపకార్థం తరువాత ఒక సమాధి కట్టాడు రామయ్య - ప్రతి సంవత్సరం ఊరంతా





ఆ రోజున మైకు శబ్దాలతో హోరెత్తుతుంటే తాను మాత్రం పచ్చగా ప్రశాంతంగా వున్న పొలాల మధ్య కట్టిన సమాధి వద్ద మౌనంగా కాలం గడుపుతాడు. ఈ సంవత్సరం కూడా అంతే!

కానీ - ఈ సంవత్సరానికొక ప్రత్యేకత వుంది.

రామయ్య ఆలోచనలు 25 సంవత్సరాల వెనుకకు పోయినయ్ - అప్పుడు తన పేరు రాముడు - డబ్బున్న వారిని బెదిరించడం, భయపెట్టడం - తరువాత డబ్బు గుంజడం - ఇదే అతని వృత్తి - నికృష్టంగా సాగే అతని జీవితంలోకి ఎక్కడో పుట్టి ఎన్నో ఎల్లలు దాటి జలజలపారుతూ వచ్చి పొలాలను సస్యశ్యామలం చేసే నదీమతల్లిలా 'సారాజ్యం' అడుగు పెట్టింది.

ఆ రోజు నుంచీ అతని నడవడికే మారిపోయింది. దానవుడు మానవుడుగా మారాడు. బ్రతుకు తెరువు కోసం రిక్షా

తొక్కేవాడు రాముడు - అతనికున్న ఆస్తల్లా తనను ప్రాణంలా చూసుకునే భార్య. తన కాలు ఆడితేగాని ఇల్లు జరిగేది కాదు. అనుకోకుండా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం మొదలైనాయి. పనులు దొరకడం లేదు.

'సారాజ్యం' ఇప్పుడు ఒట్టి మనిషి కూడా కాదు. నిండు గర్భవతి - తరచు మందులు అవసరమవుతుండేవి. అద్దె కట్టడం లేటయిందని రిక్షా ఓనరు బండి తీసేసు కున్నాడు. అప్పుడతని పరిస్థితి మరీ దారుణమైంది.

సారాజ్యానికి టైఫాయిడ్ వచ్చింది.

డాక్టర్‌కు చూపించాలన్నా, మందులు కొనాలన్నా చేతులో చిల్లి గవ్వ లేదు. తెలిసిన వాళ్ళ ఎందరి దగ్గరికో వెళ్ళి అప్పు అడిగాడు- రాముడికి పైసా పుట్టలేదు.

వెనుకటి రోజుల్లో తాను వెళ్ళి నిలబడితే గజగజలాడుతూ కాఫీ ఇచ్చి డబ్బు కవర్లో పెట్టి ఇచ్చి పంపేవారు.

కానీ ఈ రోజు... నిజాయితీగా నెలలో తీరుస్తానన్నా పంద పుట్టడం లేదు. నీతిగా బ్రతకాలన్నా బ్రతకనివ్వదు ఈ సమాజం! తాను మళ్ళీ పాత మనిషిగా మారితే?

రాముడిలో సమాజం మీద పెరిగే కక్షను పసిగట్టింది సారాజ్యం. మామా! నువ్వు పూర్వంలా డబ్బు సంపాయించి పెట్టే ఆ డబ్బుతో కొన్న మందులు కూడా వేసుకోను నేను. కనీసం మంచినీళ్ళు కూడా ముట్టను - ఏదీ! అలాంటి పనులు జల్మలో సెయ్యనని మాటివ్వు అంటూ చెయ్యి చాపింది సారాజ్యం.

ఆమె ముఖం చూసి ఒట్టు వేయక తప్పలేదు రాముడికి-

ఇప్పుడు తన సర్వస్వం సారాజ్యమే!కాదని ఎలా చెప్పగలడు మరి! ఒక వర్షపు రాత్రి సారాజ్యానికి రోగం పెరిగిపోయింది. గత్యంతరం లేక గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకువెళ్ళాడు. ఇది లోపలికి వెళ్ళే టైము కాదు పోనివ్వ నన్నాడు గేట్‌మన్. పైగా "నాకివ్వడానికి నీ దగ్గర రెండు రూపాయిలే లేవు - డాక్టర్ గారు అడిగితే రెండు వందలు ఎలా తేగలవు?' అని ప్రశ్నించాడు. ఊరికే దొరికే ఆకు అలంతో రోగం తగ్గించుకోమని ఉచిత సలహా కూడా ఇచ్చాడు.

రాముడికి నిరాశ మిగిలింది. సారాజ్యాన్ని గేటుకు ఎదురుగా వున్న చెట్టు క్రింద పడుకోబెట్టాడు. 'ఇప్పుడే వస్తాన'ని చెప్పి వెనుక ప్రక్కగా గోడ దూకి లోపలికి వెళ్ళాడు. కనీసం డాక్టర్ బాబుతోనైనా నా మొర పెట్టుకోవాలని - ఎదురుగా డాక్టర్ రూము కనిపించింది. వర్షం జోరు మరింత పెరిగింది. ఆకాశంలో ఉరుములు - మెరుపులు భయంకరంగా వున్నాయి.

ధైర్యాన్ని కూడ గట్టుకొని డాక్టర్ గది తలుపు తోశాడు రాముడు. ఎదురుగా డాక్టరూ - అతని ఒడిలో-కౌగిలిలో- నర్సూ- అర్ధరాత్రి, అందునా వర్షంలో ఎవరు వస్తారన్న ధీమాతో తలుపులు కూడా వెయ్యలేదు. అంతేవాళ్ళు అర్ధ నగ్నంగా వున్నా రాముడు అదేం పట్టించు కోకుండా తన ధోరణిలో తాను డాక్టరు బాబూ! నా భార్య చావుబ్రతుకుల్లో వుంది - దాన్ని బ్రతికించండి- నా చర్మంతో మీకు చెప్పులు కుట్టిస్తాను అంటూ బావురుమన్నాడు. మొదట కాస్త తత్తరపాటు పడ్డా నిదానంగా తమాయించుకున్నాడు డాక్టరు - గుండీలు సర్దుకుంటూ నర్సు ఆ గది నుండి క్షణంలో అదృశ్యమైంది.

స్పీడుగా వెళ్ళే కారుకు రైలు గేటు అడ్డం పడ్డట్టు - తాగబోయే పానకంలో పుడక వచ్చినట్టు ఫీలయ్యాడు. తోక తొక్కిన తాచులా లేచాడు డాక్టరు.

"ఏరా! గవర్నమెంటు ఆసుపత్రి అంటే మీకు బాగా అలుసైపోయింది - ఎవరు చచ్చారని ఏడుస్తున్నావు? ఈ రోజు ఆగస్టు 15వ తారీఖు - తెలుసా?

"అవును బాబూ"

ఈ రోజు మేము పేషెంట్‌లను చూడం- తెల్లవారే లోపు అది చావదు కాని రేపు తీసుకురా - అడ్డమైన వాళ్ళకు గవర్నమెంటు ఆసుపత్రే - డబ్బుల్లేని ఎదవనా కొడుకు అందరికీ మేమే కావాలి" విరుచుకు పడ్డాడు డాక్టరు. బాబూ! అంత మాటనకండి - అది చావు బతుకుల్లో వుంది - కాస్తంత చూసి, మీ చేత్తో మందేసి పున్నెం కట్టుకోండి. బతికున్నంత కాలం మీ ఇంట్లో ఊడిగం చేస్తాం బాబూ రెండు చేతులూ జోడించాడు రాముడు-

ఎన్ని చెప్పినా - ఎంతగా ప్రాధేయపడ్డా డాక్టరు బాబు మనసు కరగలేదు.

వెధవ న్యూసెన్స్ అంటూ తలుపులు శబ్దం చేస్తూ మూసేశాడు.

వర్షం మరింత పెరిగింది. నిరాశతో రాముడు బయటకు వచ్చాడు. చెట్టు క్రింద బాధతో సారాజ్యం మూలుగుతోంది. తడిసి ముద్దలా అయింది -శ్వాస ఆడడం కష్టమై పోతోంది. ప్రాణం కళ్ళల్లో వుంది.

"మామా! నా గురించి నువ్వింక యాతన పడొద్దు- మద్దేనం నుంచి తిరుగుతున్నావు - బువ్వ కూడా లేదు. నన్ను మన గుడిసికాడికి తీసుకెడితే ఆ నారాయణమూర్తి కాడికెలి పోతాను. నాకు టైమొచ్చేసింది మామా" అంటూ కన్నీరు కార్చింది సారాజ్యం.

రాముడి మనసు కరిగిపోయింది.

సారాజ్యాన్ని భుజానవేసుకున్నాడు-

వానలో - ఈదురుగాలిలో రాముడు లేని ఓపిక తెచ్చుకొని సారాజ్యాన్ని గూటికి చేర్చాడు. బిడ్డను ప్రసవించింది. "మామా! నన్నా దేవుడు పిలుస్తున్నాడు - నీకు దూరంగా వెళ్ళిపోతున్నాను - నీతిగా బతుకు - కష్టపడి నీ కొడుకును పెంచుకో- ఆడిని డాక్టర్ని సెయ్యాల - డాక్టర్ని సెయ్యాల"

సారాజ్యం ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయినయ్. గతం గుర్తుకు వచ్చి రామయ్య కళ్ళు చెమర్చినయ్- అప్పుడే పాతిక సంవత్సరాలై పోయింది. సారాజ్యం తనను ఒంటరివాణ్ణి చేసి - కృషితో నాస్తి దుర్భిక్షఅన్న సామెతను రుజువు చేశాడు రామయ్య - ఎన్నో వ్యాపారాలు చేశాడు. తన తెలివి తేటలతో ఎంతో డబ్బు సంపాదించాడు. రాముడు రామయ్యగా మారిపోయాడు. కొడుకును డాక్టర్ని చేశాడు. 'స్వరాజ్యం మెమోరియల్' ఆసుపత్రి కట్టించాడు. అధునాతన సౌకర్యాలతో - ఈ రోజే

## క్రేజీ కాస్ట్యూమ్స్

'కలెక్షన్ కింగ్' మోహన్‌బాబు ధరించే దుస్తులు చాలా వెరైటీగా వుండడమే కాకుండా ఆకర్షణీయంగా వుంటాయి. 'దొంగ పోలీసు' షూటింగ్‌లో కలిసినప్పుడు 'మీ కాస్ట్యూమ్స్ ప్రత్యేకంగా వుంటాయి. ఎవరు కుడతారు?'' అనడిగితే '' 'బడా సాబ్' అని బొంబాయిలో ఓ టైలర్ కుడతారు. నేను విలన్‌గా ఉన్నప్పట్నించీ ఆయనే కుడుతున్నాడు. దాదాపు 1984 నుంచి ఆయనే. మీరడిగారు కాబట్టి గుర్తొచ్చింది. మొన్న ఓ తమాషా సంఘటన జరిగింది.



షూటింగ్ జరుగుతుండగా కొంతమంది మహిళలు వచ్చి 'మా పిల్లలు మీ డ్రెస్ లాంటివి కుట్టించమనీ, కొనమనీ అడుగుతున్నారు. ఎక్కడ కుట్టిస్తారు మీరు'' అనడిగారు. అప్పుడు చెప్పాను చరిత్రంతా!'' అన్నారు మోహన్‌బాబు.

-నాగేంద్రకుమార్

ప్రారంభం - ప్రారంభకులు పేరున్న ప్రముఖ మంత్రిగారు - మరో రెండు గంటల్లో వచ్చేస్తారు. సమాధి చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేశాడు. ఎందుకో ఇక్కడకు వస్తే స్వరాజ్యం తన పక్కనే వున్నట్టు అనిపిస్తుంది.

తనతో ఊసులాడినట్టే వుంటుంది -

ఆ స్ఫూర్తే అతనిని ముందుకు నడిపింది.

ఆ రోజు అతనిలో ఎంతో ఆనందం వుంది. భార్య కోరికను తీర్చానన్న తృప్తి వుంది.

అగరుబత్తీ వెలిగించి సమాధి వద్ద పెట్టాడు రామయ్య - ఒకసారి తృప్తిగా చూసుకొని 'వస్తాను సారాజ్యం' అంటూ ఇంటివైపు దారి తీశాడు.

● ● ●

పట్టణమంతా హడావుడిగా వుంది. ఎక్కడ చూసినా రంగు రంగుల తోరణాలు—అలంకరణలు, ఎక్కడ విన్నా మైకుల హోరు, స్వరాజ్యం మెమోరియల్ ఆసుపత్రి వద్ద మరీ హడావుడిగా వుంది. ఎంతో గొప్పగా అలంకరించారు. ఎక్కడెక్కడి నుంచో అతిథులు వచ్చారు. మంత్రిగారు వస్తున్నారు కాబట్టి పోలీసుల బందోబస్తు, ఆఫీసర్ల తాకిడి ఎక్కువగా వున్నాయి.

ఆ రోజు సెలవు కాబట్టి ఊర్లో డాక్టర్లు, పెద్దలు చేరిపోయారు అక్కడికి.

మరొక ప్రక్క పేదలకు అన్నదానం చేస్తున్నారు.

మంత్రిగారికి అనుకోకుండా ప్రక్క ఊరిలో 'బార్' ప్రారంభించే కార్యక్రమం కూడా వుండటంతో యిక్కడకు రావటం కాస్త లేటయింది.

హడావుడిగా మంత్రిగారి కారు లోపలకు దూసుకు వచ్చింది. అభిమానులంతా జయ జయధ్వానాలు చేశారు.

జాతీయ గీతంతో కార్యక్రమం మొదలైంది.

బయట ఏదో స్కూల్లో పెట్టిన మైకు మంచి పాట వినిపిస్తోంది. "స్వాతంత్ర్యం వచ్చెననీ సభలే చేసీ—సంబర పడగానే సరిపోదోయి" అంటూ.

మంత్రిగారు తమ గవర్నమెంటు చేసిన పనులను ఏకరువు పెడుతున్నారు—అతిథులకు పానీయాలు యిస్తున్నారు.

బయట గేటు వద్ద ఒక రిక్షా వచ్చి ఆగింది—రిక్షా డ్రైవరు పరుగెత్తుకుంటూ వచ్చి "బాబూ! మనిషి ప్రమాదంలో వున్నాడు—ఎవరో తెలియని దిక్కులేనివాడు. నేనే రిక్షాలో తీసుకు వచ్చాను. ఏదో చిన్నకారు ఏక్సిడెంటు చేసి తప్పించుకు పోయారు. ఊళ్ళో ఇప్పటికి అయిదు ఆసుపత్రులకు తిప్పాను. ఎక్కడికి వెళ్ళినా డాక్టర్లంతా యిక్కడే వున్నారని చెబుతున్నారు. కాపాడండి బాబూ" అంటూ ఎందరినో వేడుకున్నాడు. ఆ

## అంత ప్రేమా?



మీనాకి మంచి ఫాలోయింగ్ వచ్చిందనడానికి ప్రస్తుతం ఆమె నటిస్తున్న చిత్రాలే ప్రత్యక్ష నిదర్శనం. మీనాకి ఎంత ఫాలోయింగ్ ఏర్పడిందంటే దానికో చిన్న సంఘటన -(మీనా చెప్పిందేమా) "నాకు చాలా మంది అభిమానులు ఏర్పడ్డారు. 'సీతారామయ్యగారి మనవరాలు' టైంలో గానీ, 'చంటి' టైంలో గానీ లేరు. ఈ మధ్యనే బాగా ఎక్కువయ్యారు. అదీ రాజమండ్రి వచ్చాక తెలిసింది. లేడీస్ ఎక్కువ నా ఫేన్స్. మొన్నావో అమ్మాయి వచ్చింది నా రూమ్‌కి. నా ఫోటోల ఆల్బమ్ పట్టుకొచ్చింది తనతో పాటు. ఆ ఆల్బమ్ చూసి మతి పోయింది నాకు. నా దగ్గర కూడా అన్ని పోజులు, అన్ని స్టిల్స్ లేవు. అభిమానుల్లో అంత ప్రేమ వుంటుందా అన్న విషయం అప్పుడే అర్థమయింది" అంది నవ్వుతూ మీనా

రిక్షా వాలా మాటలు కొందరికి వినపడలేదు. కొందరికి వినపడ్డా పట్టించుకోలేదు. కొందరిలో అసలు వినాలన్న ఆసక్తి కూడ కనిపించలేదు.

మంత్రిగారు 'బార్' ప్రారంభించి వచ్చారేమో ఉపన్యాసం ధాటిగా ఘాటుగా వుంది.

రిక్షావాలా అటూ యిటూ నిస్సహాయంగా తిరుగుతున్నాడు.

అతన్ని చూసిన ఎస్.ఐ. వీరాస్వామి కానిస్టేబిల్ త్రిబుల్ ఎయిట్‌ని పిలిచి "ఆడెవడో గాలినాకొడుకు మంత్రిగారి దగ్గరకు వెళ్ళిపోతున్నాడు. మక్కెలిరగదన్నండి. డిసిప్లిన్ లేదు ఎదవనాకొడుకులకి" అంటూ అరిచాడు.

ఆ రిక్షావాలా మోకాళ్ళ మీద లాఠీలు నాట్యం చేశాయి. ఐనా తన కర్తవ్యాన్ని మరువకుండా అసలు విషయం వాళ్ళతో మొరపెట్టుకున్నాడు.

"అయితే మాత్రం? మంత్రిగారి దగ్గరికి డైరెక్ట్‌గా వెళ్ళిపోవడమే. దొంగనాయాలా" అన్నాడు పీపాలా వున్న కానిస్టేబుల్ ఒకడు ఇంగ్లీషు తనకే తెలుసునన్న ధీమాతో—

ఈ గొడవకు కొద్ది మంది చేరారు. అందులో కాస్త వయసుమళ్ళిన డాక్టరు "ఇలాంటి ఏక్సిడెంటు కేసులూ, స్యూసైడ్ కేసులూ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలి—మేం చూడగూడదు" అన్నాడు.

"బాబూ! నోటిమాటలేదు. కంటి చూపు లేదు. ఎవరూ పట్టించుకోకుండా రోడ్డు మీద పడి వుంటే చూడలేక రిక్షాలో తీసుకొచ్చాను. దయతో కాస్త చూడండి" అన్నాడు రిక్షావాలా.

"అయితే ఒక పనిచెయ్. పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళు. మంత్రిగారు వెళ్ళిపోయిన తరువాత అక్కడ అవసరమైన స్టేట్‌మెంటు తీసుకుంటారు.

ఆ తరువాత బ్రతికున్నాడనుకొంటే వాళ్ళే గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకు వెడతారని" ఉచిత సలహా యిచ్చి పంపాడు 'లా' తెలిసిన ముసలి డాక్టరు.

ఎంతో మంది నిర్లక్ష్యానికి ఫలితంగా దేశానికి స్వరాజ్యం వచ్చిన ఆ రోజు—ఆగస్టు 15న ఒక నిండు ప్రాణం బలైపోయింది.

బంధువు కాకపోయినా, మిత్రుడు కాకపోయినా రిక్షావాలా బావురుమన్నాడు.

"ఓటు వెయ్యటానికి తప్పితేమేం దేనికీ పనికిరామా?" అంటూ రోదించాడు.

అతని అరుపులకు జనం కూడారు.

ఎవరో రిక్షాలో వున్న శవాన్ని చూసి "డాక్టరు గారి నాన్నగారు! రామయ్యగారి శవం! అయ్యో!" అన్నారు. ఈ వార్త లోపలి సభలో దావానలంలా వ్యాపించింది.

"ఆయన సారాజ్యం అమ్మగారి సమాధి దగ్గరకు వెళ్ళారుగా" అన్నారు ఆసుపత్రి స్టాఫ్.

"ఎవడో ఎదవనాకొడుకు ఏక్సిడెంటు చేసి చల్లని బాబును పొట్టన బెట్టుకున్నాడు. ఇప్పుడాయన నిజంగానే సారాజ్యం గారి దగ్గరకు వెళ్ళారు" అన్నాడొకాయన.

క్షణంలో ఆ ప్రాంతాన్ని విషాద ఛాయలు అలముకొన్నాయి.

ఒక్కరి మొఖంలో కూడ నెత్తురు చుక్క లేదు. వెంటనే సభ మంత్రిగారి ఆధ్వర్యంలో రామయ్యగారి ఆత్మ శాంతి కోసం పది నిమిషాలు మౌనముద్ర పాటించింది.

బహుశా! రామయ్యగారిని ఏక్సిడెంటుకు గురి చేసింది మంత్రిగారి కారేనని మంత్రిగారి కారు డ్రైవరుకూ, మంత్రిగారికే తెలుసునను కుంటాను.

మరొక 100 మంది నిర్లక్ష్యానికి ప్రతీకగా స్వరాజ్యమ్మగారి సమాధి పక్కనే రామయ్యగారి సమాధి కూడ వెలసింది.

జాతీయ జెండా మాత్రం ఎగరలేక ఎగురుతోంది.

●